క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాలకొండ రూరల్: స్థానిక పట్టణ పరిధిలోని శ్రీనివాసనగర్, ఎం.ఎం.నగర్, సి.ఎల్.నాయుడు కాలనీ, కోమటిపేట, దేవరపేట, వెంకంపేట, ఎస్.కె.రాజపురం ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్ కో ఏఈ ఎస్.శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. పాలకొండ పట్టణ పరిధిలోని జగనన్న అర్బన్ కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్ పనుల నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని భద్రగిరి ప్రభుత్వ ఆర్‌ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ ఓ ప్రకటనలో గురువారం వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారంతా ఈ నెల 7వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తేదీలోగా ఐటీఐకి వచ్చి, వెరిఫికేషన్ చేయించుకోవాలని, 9వ తేదీన నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దారు భుజంగరావు

కొమరాడ: తహసీల్దారుగా ఎం.భుజంగరావు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రెవెన్యూ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, తమను తాము పరిచయం చేసుకున్నారు. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తహసీల్దారు తెలిపారు.

డ్యూటీ చార్టులు సక్రమంగా వేయాలి



నినాదాలు చేస్తున్న ఏపీపీటీడీఈయూ నేతలు

పాలకొండ రూరల్: స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు గురువారం సమావేశమై ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై నినదించారు. యూనియన్ జోనల్ కార్యదర్శి బి.కె.మూర్తి మాట్లాడుతూ డిపో పరిధిలో వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు సంబంధించి, డ్యూటీ చార్టులు సక్రమంగా వేయాలని, గ్యారేజీలో సమస్యలు లేకుండా చూడాలని, స్పేర్ పార్టులు, లిఫ్ట్ ఆర్డర్, రెస్ట్‌రూమ్‌ల ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో డిపో సెక్రటరీ వి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో జి.పైడితల్లి అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతులు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.రజని తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ



మాట్లాడుతున్న ఎంపీపీ రామారావు

గరుగుబిల్లి: మండలంలోని మరుపెంట గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉరిటి నిర్మల పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసా



కొమరాడ: కెమిశీలలో చిన్నారి గుండెను పరీక్షిస్తున్న వైద్యుడు భోగేశ్వరరావు

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు వచ్చిన రోగులకు వైద్యులు, వైద్యాధికారులు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, ప్రజలకు ఆరోగ్య భరోసానిచ్చే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.

–సాక్షి నెట్‌వర్క్.



పాలకొండ రూరల్: దోలమడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ భాను, వైస్ ఎంపీపీ సూర్యప్రకాష్



వీరఘట్టం: కంబర గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్



గరుగుబిల్లి: కొత్తూరులో రోగులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యుడు రామ్మోహనరావు



భామిని: చిన్నదిమిలిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్య సిబ్బంది

వైఎస్సార్‌సీపీతోనే పారదర్శక పాలన



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

పాలకొండ: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రంలో పారదర్శక పాలన సాధ్యమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని 10, 13, 18వ వార్డుల్లో గురువారం పర్యటించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆయా ప్రాంతాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు వారి దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలు చేస్తున్న ఘనత ఒక్క సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ నేతలు, జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు దక్కేవన్నారు. ఇప్పుడు అలా కాదని, అర్హులై ఉంటే చాలని, పథకాలు అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఓ వైపు అభివృద్ధి పనులు చేపడుతూనే మరోవైపు సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, పథకాలు వస్తున్నాయన్నారు. ఆయా వ్యవస్థల సేవలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ ఇదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్లు కొంచాడ అరుణ్‌కుమార్, బాసూరు కాంతారావు, కిల్లారి మోహన్, వెలమల మన్మథరావు, కడగల రమణ, తుమ్మగుంట శంకరరావు, దుప్పాడ పాపినాయుడు, పల్లా భాను, తూముల లక్ష్మణరావు, కోడెం విజయ్‌కుమార్, కొరికాన గంగునాయుడు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామస్వరాజ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు



కార్యక్రమానికి హాజరైన ఎంపీటీసీలు, గృహసారథులు, వలంటీర్లు

కురుపాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధ్యమైందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్ సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అన్నారు. మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు ముఖ్యమంత్రి కావాలని కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సీఎం జగనన్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు తీసుకువచ్చి, గ్రామస్వరాజ్య స్థాపనకు కృషి చేశారన్నారు. ఆయా వ్యవస్థల ద్వారా పారదర్శకంగా అందుతున్న ప్రభుత్వ సేవలు, పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఆయా వ్యవస్థల పనితీరు భేష్‌గా ఉండడంతో మిగతా రాష్ట్రాలు కూడా తమ రాష్ట్రాల్లో అమలుచేసేందుకు సాధ్యసాధ్యాలపై ఆలోచనలు చేస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా గ్రామాల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకువచ్చారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో ఈ విధమైన వ్యవస్థలు లేవన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. దీంతో ప్రజలు వ్యయప్రయాసలకు గురయ్యేవారన్నారు. వీటన్నింటినీ తన పాదయాత్రలో విన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించారని, అలాగే ఎన్నికల మేనిఫెస్టోలోని దాదాపు 99 శాతం హామీలు నెరవేర్చారని, వీటితో పాటు ప్రతీ వర్గానికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, నిర్విరామంగా వాటిని అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, వైద్యరంగంలో మరో 53 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. మరోవైపు ప్రతీ గ్రామంలో సచివాలయం పరిధిలో గ్రామ అభివృద్ధికి రూ.20 లక్షలను మంజూరు చేశారన్నారు. అలాగే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి జరిగిందన్నారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఇంత మంచి పనులు చేస్తున్న సీఎం జగనన్నే మళ్లీ మళ్లీ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కావాలని ఆకాంక్షించారు. ఈ నెల 11వ తేదీ నుంచి జరిగే ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు ముఖ్యమంత్రి కావాలన్న కార్యక్రమంలో గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కలిసి ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించాలని కోరారు. కార్యక్రమంలో కురుపాం ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ జి.సుజాత, సర్పంచ్ జి.సుజాత, ఉప సర్పంచ్ ఆదిల్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరా కుమారి, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ జి.విజయ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎ.కోటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఎస్. నాగేశ్వరరావు, మండల కన్వీనర్ గౌరీశంకరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు , సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగి కూడలిలోని సత్యకైలాష్ పాఠశాలలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లతో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి గురువారం సమావేశమై, ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అన్న అంశంపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి సచివాలయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, సీఎం జగనన్న ప్రజలకు చేసిన మంచిని ప్రతీ ఇంటికి వివరించాలని తెలిపారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలే గమనించేలా అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో మండల గృహసారథుల అధ్యక్షుడు పల్ల అనంతనాయుడు, డీసీసీబీ డైరెక్టర్ లోలుగు నారాయణరావు, చినమేరంగి పీపీసీఎస్ అధ్యక్షుడు తాడేల మన్మథనాయుడు, జెడ్పీటీసీ శశికళ, మండల కన్వీనర్ గౌరీశంకరరావు, నాయకులు మరడాన కిశోర్, సర్పంచ్ అనూరాధ, మాజీ ఎంపీపీ గూనగంజి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయమే లక్ష్యం కావాలి



పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, పక్కనే ఎమ్మెల్సీ విక్రాంత్

- ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

పాలకొండ రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే అందరి లక్ష్యం కావాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సూచించారు. స్థానిక ఏఎంజీ ఫంక్షన్ హాల్‌లో పాలకొండ, వీరఘట్టం మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమావేశమైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఈ నెల 11వ తేదీ నుంచి జరగనున్న ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగనన్న కష్టాన్ని, ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే గతంలో టీడీపీ ప్రజలకు హామీలు ఇచ్చి, మోసం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేయాలన్నారు. గృహసారథులు, వలంటీర్లు, నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తమవంతు బాధ్యతగా ప్రతీ ఇంటికి వెళ్లి, టీడీపీ వైఫల్యాలు ఎండగడుతూనే ప్రస్తుతం అధికారంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు జరిగిన మేలును తెలియజేయాలన్నారు. ప్రతీ నేత ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. అలాంటప్పుడే ప్రజల మన్ననలు పొందగలమన్నారు. ప్రతీ ఓటు వైఎస్సార్ సీపీకే దక్కేలా అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వహణపై వర్క్‌షాపు నిర్వహించి, మళ్లీ వైఎస్సార్ సీపీయే అధికారంలోకి ఎందుకురావాలి.. సీఎం జగనన్నే మరోసారి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలన్న ఆవశ్యకతను తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అంచనాల కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కళావతిని, శాసనమండలి విప్‌గా ఎమ్మెల్సీ విక్రాంత్‌ను పార్టీ అధిష్టానం నియమించడం పట్ల పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షిస్తూ వారిని సన్మానించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంపు కన్నతల్లి, ఎంపీపీలు బొమ్మాళి భాను, దమలపాటి వెంకటరమణనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మథరావు, మండల కన్వీనర్ కనపాక సూర్యప్రకాష్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు

భామిని: అడవులతో పాటు వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని పాలకొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.తవిటి నాయుడు అన్నారు. మండలంలోని ఘనసర గ్రామంలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు గురువారం నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర చాలా కీలకమైందని, అన్ని జీవాలు ఉంటేనే జీవవైవిధ్యమన్నారు. ప్రతిఒక్కరూ అడవులు, వన్యప్రాణులు రక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు సెక్షన్ అధికారి ఎస్.కృష్ణారావు, ఎఫ్‌బీవోలు పి.లక్ష్మణమూర్తి, కేశవరావు, తారకేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హి సేవా'



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారి

భామిని: సంకల్ప్ సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కీసర గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో బలివాడ సత్యనారాయణ, డీపీవో రామ్‌ప్రసాదరావు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అలా అయితేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. అనంతరం కార్యదర్శి ఎం.మహేంద్రకుమార్ నేతృత్వంలో చెత్త సంపద కేంద్రం వద్ద శ్రమదానం చేపట్టారు.

రుచి, శుచితో కూడిన భోజనం



మధ్యాహ్న భోజనం వంటకాలు రుచి, చూసి పరిశీలిస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

గుమ్మలక్ష్మీపురం: రుచి, శుచితో కూడిన భోజనం విద్యార్థులకు పెట్టాలని ఎంఈవో చంద్రశేఖర్ సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ బి.గౌరీశంకరరావు, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్‌తో కలిసి సందర్శించిన ఆయన జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం వంటకాలు చేయాలని, వేడివేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు పదార్థాలు వడ్డించాలని, విద్యార్థులు తాగేందుకు పరిశుభ్రతమైన గోరువెచ్చని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. నాడు–నేడు పనుల అనంతరం పాఠశాల అత్యంత సుందరంగా కనిపిస్తుండడంపై ఎంఈవో ప్రశంసించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని, చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాసామర్థ్యాల మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడి నుంచి గడ్డికాలనీ వెళ్లి, తాత్కాలికంగా మూతపడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పోక్సో చట్టంపై అవగాహన



ఆస్పత్రి సిబ్బందికి దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న దిశ ఎస్‌ఐ లావణ్య

సీతంపేట: స్థానిక కేజీబీవీ(కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం)లో పోక్సో చట్టం, దిశ యాప్ వినియోగం, ఉపయోగాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. దిశ ఎస్‌ఐ లావణ్య మాట్లాడుతూ ఎవరైనా ఎవరితోనైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించి, రక్షణ పొందాలని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ స్మార్ట్‌ఫోన్లలో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఈ యాప్‌ను ఆశ్రయిస్తే క్షణాల్లో పోలీసుల సాయం అందుతుందన్నారు. ప్రతీ ఆడపిల్ల 18 ఏళ్లు దాటిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలన్నారు. బాల్యవివాహాలు చేసుకుంటే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనంతరం ఇవే విషయాలపై స్థానిక ఏరియా ఆస్పత్రి మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎ.నీలకంఠరావు పాల్గొన్నారు.

నేడు జరగాల్సిన 'జగనన్నకు చెబుదాం' రద్దు

వీరఘట్టం:

స్థానిక పట్టణంలో కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం మళ్లీ ఎప్పుడు ఉంటుందనేది తర్వాత తెలియజేస్తామని, ప్రజలు దీనిని గమనించాలని కోరారు.